రైస్ మిల్లు ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంపీ కవిత

ఉపాధి కల్పనకు కృషి చేయాలి : ఎంపీ కవిత

కేసముద్రం మార్చి 28 : ఆర్థికంగా బలోపేతమైన వారు పరిశ్రమలు ఏర్పాటు చేసి 10 మందికి ఉపాధి కల్పించాలని మహబూబాబాద్ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత సూచించారు. మండలంలోని కేసముద్రం విలేజీలో వెంకన్న, బీ శ్రీధర్, కే శ్రీనివాస్, నర్సింహారావు నిర్మించిన రైస్ మిల్లు ప్రారంభోత్సవంలో ఆమె పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఎంచుకున్న రంగంలో నైపుణ్యం పొంది అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, నీలం దుర్గేశ్, పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, పొదిల నర్సింహారెడ్డి, వెంకట్‌రెడ్డి, గుప్త తదితరులు ఉన్నారు.

ఎంపీ కవిత, మాజీ ఎమ్మెల్యే హరిప్రియానాయక్ వాహనం తనిఖీ

డోర్నకల్ : ఖమ్మంలో ఓ శుభకార్యానికి వెళ్లి వస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్ వాహనాన్ని డోర్నకల్ ఎస్సీ,బీసీ కాలనీ బాబూజగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టు సిబ్బంది వారి వాహనాన్ని తనిఖీలు చేశారు. వాహనాన్ని క్షుణంగా పరిశీలించి పంపించారు.

అభివృద్ధి పనుల పరిశీలన..

ఇనుగుర్తి, మార్చి 28 : కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ గురువారం ఇనుగుర్తి మండల తహసీల్దార్ కార్యాలయాన్ని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించే అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఆయన వెంట మండల ఇన్‌చార్జి ఎంఆర్‌వో దామోదర్, సిబ్బంది ఉన్నారు.

ఆర్థిక అక్షరాస్యత పోటీల్లో వర్షశ్రీకి ప్రథమ బహుమతి

తొర్రూరు, మార్చి 28 : ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో చెర్లపాలెం హైస్కూల్‌కు చెందిన విద్యార్థి వర్షశ్రీ ప్రథమ బహుమతి సాధించింది. ఫిబ్రవరి 26 నుంచి మార్చి 1 వరకు రిజర్వ్ బ్యాంక్ ఇండియా ఆర్థిక అక్షరాస్యతకు సంబంధించిన నినాదాల పోటీలను నిర్వహించారు. దీనిలో భాగంగా చక్ర వడ్డీల శక్తి అనే అంశంపై పాఠశాల గైడ్ టీచర్ ఎంఎస్ భాను ప్రోత్సాహంతో 9వ తరగతి చదువుతున్న వర్షశ్రీ ప్రథమ బహుమతిని సాధించింది. దీంతో గురువారం లీడ్ బ్యాంక్ మేనేజర్ మూర్తి, బ్యాంక్ ప్రతినిధి సుంకర రమేశ్ చెర్లపాలెం పాఠశాలకు వచ్చి వర్షశ్రీకి రూ.2 వేల నగదు బహుమతిని అందజేశారు. విద్యార్థులకు వడ్డీ, బ్యాంక్ రక్షణ, పొదుపు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బుచ్చయ్య, ఉపాధ్యాయులు తనూజ, బీ శ్రీనివాస్, మల్లేశం, కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

మహబూబాబాద్ రూరల్, మార్చి 28 : జిల్లా కోర్ట్ బార్ అసోసియేషన్ నూతన కమిటీని గురువారం అడ్వకేట్లు ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా కొంపెల్లి వెంకటయ్య, అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా కమల్‌కుమార్ వ్యవహరించారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా పద్మాకర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌గా బట్టు క్రిష్ణ, జనరల్ సెక్రటరీగా సందా క్రిష్ణ, జాయింట్ సెక్రటరీగా చిన్న మహదేవ్, లైబ్రరీ సెక్రటరీగా హరి క్రిష్ణ, ట్రెజరీగా సునీత, స్పోర్ట్స్ అండ కల్చరల్ సెక్రటరీగా మున్నా, ఈసీ మెంబర్స్‌గా రాజమణి, మౌనిక, శృతిని ఎన్నుకున్నారు.

అడ్డూ అదుపు లేకుండా..

కొనసాగుతున్న ఇసుక అక్రమ రవాణా

- అడ్డుకునేందుకు రోడ్డుపై గతంలో కాల్వల తవ్వకం
- వాటిని పూడ్చివేసి మరీ ఇసుక తరలింపు
- చర్యలు తీసుకోని అధికారులు
- పూర్తిగా ఎండిపోయిన ఆకేరు వాగు

ట్రాక్టర్ ద్వారా ఆకేరువాగు నుంచి ఇసుకను తరలిస్తున్న కూలీలు

నర్సింహులపేట, మార్చి 28: ఆకేరువాగు నుంచి ఇసుక అక్రమ రవాణాకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. పగలు, రాత్రి తేడా లేకుండా ఇసుకను తరలిస్తున్నారు. ఐదేళ్లలో ఎప్పుడూ లేని విధంగా ఆకేరువాగు ఎండిపోయింది. దీంతో సాగు చేసిన వరి పంటను కాపాడుకునేందుకు రైతులు అరిగోస పడుతు న్నారు. మండలంలోని కౌసల్యదేవిపల్లి శివారు ఆకేరువాగులో జేసీబీతో గుంత లు తవ్విస్తున్నారు. నీరు ఊరిన తర్వాత పంటలకు పెట్టుకుంటున్నారు.

అక్రమ రవాణాకు దారులు

ఆకేరు వాగు ఎండిపోవడంతో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. అడ్డుకో వాల్సిన అధికారులే ఇసుక అక్రమ రవాణాదారులకు సహకరిస్తున్నట్లు ఆరోపణ లు ఉన్నాయి. ఎండా కాలం కావడంతో ముమ్మరంగా ఇసుక తరలిస్తున్నారు. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు రెవెన్యూ, పోలీసులు రామన్న గూడెం శివారులోని రోడ్డుకు అడ్డంగా, వాగులోకి వెళ్లకుండా కాల్వలు తవ్వించారు. కానీ, ఇసుక రవాణాదారులు జేసీబీతో వాటిని పూడ్చివేయిస్తున్నారు. మరో వైపు అభివృద్ధి పేరుతో అనుమతులు లేకుండా అక్రమంగా 12 నుంచి 15 ట్రాక్టర్లు అందిందే అదనుగా ఇసుక తరలిస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్ ట్రిప్‌కు రూ.400 వసూలు చేస్తున్నారు. రోజూ ఒక ట్రాక్టర్‌కు రూ.4వేల నుంచి రూ.5 వేల వరకు అధికారులకు ముట్టజెప్పాల్సి వస్తోందని ట్రాక్టర్ యజమానులే బహిరంగంగా చెబుతున్నారు. ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రూనాయక్ ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని వేదికలపై చెబుతున్నా.. అమలు కావడంలేదు. దీనిపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. ఈ విషయంపై తహసీల్దార్ నాగరాజు మాట్లాడుతూ ఇసుక రవాణాకు అను మతులు ఇవ్వలేదని, చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రోడ్డుకు అడ్డంగా తవ్విన గుంతను జేసీబీ సాయంతో పూడుస్తున్న సిబ్బంది

సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించాలి

కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

మాట్లాడుతున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

మహబూబాబాద్ రూరల్, మార్చి 28 : అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి తాగునీటి సరఫరాపై సమ్మర్ యాక్షన ప్లాన్ రూపొందించాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు. గురువారం కలెక్టర్ సమావేశ మందిరంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ మండలాల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అధికారులు సమన్వయంతో ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో, డీపీవో హరిప్రసాద్, జడ్పీ సీఈవో రమాదేవి, అధికారులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

నెల్లికుదురు : తాగునీటి ఎద్దడి లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. మండలంలోని కాస్యతండా, నెల్లికుదురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తహసీల్దార్ కార్యాలయాల్లో కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్‌సీ, తహసీల్ కార్యాలయాల్లో రికార్డులను పరిశీలించారు. కేజీబీవీలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. కాశ్యతండాలో పంచాయతీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజు, ఎంపీడీవో బాలరాజు, ఎంపీవో పార్థసారథి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రంలో..

కేసముద్రం, మార్చి 28 : తండాల్లో, గ్రామాల్లో తాగు నీటి ఎద్దడి లేకుండా చూడాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సూచించారు. మండలంలోని హరిచంద్ తండాను, కేసముద్రం విలేజీ, కేసముద్రం స్టేషన్ హైస్కూల్‌లో నిర్వహిస్తున్న 10వ తరగతి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. కేసముద్రం పీహెచ్‌సీని, అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆయన వెంట డీపీవో హరిప్రసాద్, డీఈవో రామారావు, తహసీల్దార్ దామోదర్, ఎంపీడీవో రవికుమార్ ఉన్నారు.

పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్

ఎస్పీ ఆకస్మిక తనిఖీ

బయ్యారం మార్చ్ 28 : బయ్యారం పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ గురువారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లో పలు రికార్డులను పరిశీలించి, పెండింగ్ కేసులకు సంబంధించి వివరాలు తెలుసుకున్నారు. సిబ్బందితో మాట్లాడి వారి సాదక బాధకాలను తెలుసుకున్నారు. ప్రజలతో మర్యాదగా నడుచుకుంటూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేయాలని సూచించారు. ఆయన వెంట ట్రెయినీ ఐపీఎస్ చేతన్ నితిన్, సీఐ రవికుమార్, ఎస్ఐ మౌలానా ఉన్నారు.

మూఢ నమ్మకాలను వీడాలి

గార్ల, మార్చి 28 : ప్రజలు మూఢ నమ్మకాలు వీడాలని గార్ల, బయ్యారం సీఐ రవికుమార్ సూచించారు. బుధవారం రాత్రి మండలంలోని చిన్న బంజారా గ్రామంలో మూఢ నమ్మకాలు, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, రోడ్డు భద్రత, గుడుంబా నియంత్రణపై పోలీసు కళాజాత బృందంతో అవగాహన కల్పించారు. ఎస్సై జీనత్ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్ వాహనాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

ఎమ్మెల్యే మురళీనాయక్ వాహనం తనఖీ

నెల్లికుదురు, మార్చి 28 : లోకసభ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలోని తొర్రూరు, కేసముద్రం, నెల్లికుదురు ప్రధాన కూడలిలో చెక్‌పోస్టును ఏర్పాటు చేశారు. కాగా, మహబూబాబాబాద్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఎమ్మెల్యే భూక్యా మురళీ నాయక్ కారును ఆపి చెక్‌పోస్టు అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని సూచించారు. ఏఎస్సై వెంకన్న, చెక్ పోస్టు అధికారులు పాల్గొన్నారు.

సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలి

డిప్యూటీ డీఎంహెచ్‌వో అంబరీష

వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో అంబరీష

డోర్నకల్, మార్చి 28 : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో అంబరీష వైద్య సిబ్బందికి సూచించారు. గురువారం డోర్నకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 30 ఏళ్లు పైబడిన వారందరికీ షుగర్, బీపీ పరీక్షలు చేయాలని సిబ్బందికి సూచించారు. వ్యాధి నిరోధక టీకాలు వందశాతం పూర్తి చేయాలన్నా రు. మలేరియా, డెంగీ, పైలేరియా, తదితర వ్యా ధులను అరికట్టేందుకు ప్రతి శుక్రవారం డ్రైడే డ్రైడే నిర్వహించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్వహణ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కృష్ణార్జున రావు, సబ్ యూనిట్ ఆఫీసర్ వీ శ్రీనివాస్, పీహెచ్‌సీ వైద్యాధికారి సద్విజ పాల్గొన్నారు.

ముల్కనూర్ పీహెచ్‌సీ తనిఖీ..

గార్ల : ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌వో అంబరీష గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సాధారణ ప్రసవాలు సంఖ్య పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో కృష్ణార్జునరావు, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురి మృతి

ఐదుగురికి గాయాలు

నునావత్ నగేశ్ (ఫైల్)

దంతాలపల్లి, మార్చి 28 : రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరో నలుగురికి గాయాలైన ఘటన మండలంలో జరిగింది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని భీరిశెట్టిగూడెం గ్రామ శివారు సింగితండాకు చెందిన నునావత్ నగేశ్ (20) హైదరాబాద్‌లోని జీహెచ్ఎంసీలో బొలెరో ట్రాలీ వాహన డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. రెండు రోజులు కితం తల్లిదండ్రులను చూసేందుకు హైదారాబాద్ నుంచి సింగితండాకు వచ్చాడు. కాగా, గురువారం అదే తండాకు చెందిన స్నేహితుడు గుగులోత్ అంజి తన అన్న కుమారుడిది ఓ శుభకార్యం ఉందని, బంధువులకు తెలిపేందుకు వెళ్లాలని నగేశ్‌ను తీసుకొని బొలెరోలో మరో ముగ్గురు స్నేహితులు నునావత్ వెంకటేశ్, నునావత్ సాయికుమార్, బానోత్ రాజేశ్ ఐదుగురు కలిసి ఎల్లంపేటకు వెళ్లారు. తీరిగి సింగితండాకు వస్తుండగా, కొత్త తండా సమీపంలో చెరువు కట్ట పైనుంచి ప్రమాద వశాత్తు వాహనం పల్టీకొట్టింది. ఈ ఘటనలో నగేశ్ అక్కడికక్కడే మృతి చెందగా, నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఎస్సై కరుణాకర్ సంఘటనా స్థలానికి చేరుకొని, ప్రమాదానికి గల కారణాలు తెలుసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం మహబూబాబాద్ దవాఖానకు తరలించారు.

గూడూరులో..

గూడూరు : రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని మచ్చర్ల గ్రామ పరిధిలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన కే శివకుమార్ (50), అశోక్ బయ్యారం మండలానికి బైక్‌పై వెళ్లి వస్తున్నారు. ఈ క్రమంలో ముచ్చర్ల గ్రామ పరిధిలోని ఎన్‌హెచ్ 365పై దహదారిపై బైక్ అదుపుతప్పి కింద పడడంతో ఎదురుగా వస్తున్న అయిల్ ట్యాంకర్ కింద పడిన వారిపైనుంచి వెళ్లింది. ఈ ఘటనలో శివకుమార్ మృతి చెందగా, అశోక్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వారిని స్థానిక దవాఖానకు తరలించగా, అశోక్ పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్‌కు తరలించారు. వివరాలు తెలియాల్సి ఉందని ఎస్సై నగేశ్ తెలిపారు.

కేసముద్రంలో..

కేసముద్రం : సికింద్రాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ధన్నసరి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బందారపు సూరయ్య (65) గురువారం మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్‌లోని కుళాయిగూడలో నివాసముంటున్న తన కుమారుడి ఇంటికి ఇటీవల సూరయ్య వెళ్లాడు. ఇంటి నుంచి బయటకు నడుచుకుంటూ వెళ్తుండగా ఓ వాహనం ఢీకొట్టింది. స్థానికులు చికిత్స కోసం 108 వాహనంలో దవాఖానకు తరలిస్తుండగా, మార్గ మధ్యంలో మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

వధూవరులను ఆశీర్వదించిన రెడ్యా

నర్సింహులపేట, మార్చి 28 : మండలంలోని కొమ్ములవంచ గ్రామానికి చెందిన పుప్పాల వీరసోములు-ఉమాదేవి దంపతుల కుమారుడు ప్రశాంత్-శ్రీ ఉదయ వివాహ వేడుకకు ఎంపీ కవిత, మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట మైదం దేవేందర్, జాటోత్ దేవేందర్, వెంకటేశ్వర్లు, ఆయూబ్ పాషా, రామన్న తదితరులు ఉన్నారు.

గ్రామాల్లో రూట్ మార్చ్

డోర్నకల్, మార్చి 28 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో చిలుక్కోయల పాడు, అందనాల పాడు, మోదుగు గడ్డతండా, మన్నెగూడెం గ్రామాల్లో గురువారం డోర్నకల్ సీఐ ఉపేందర్ రావు కేంద్ర బలగాలతో రూట్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

టీఏఏ డైరీ ఆవిష్కరణ

డైరీని ఆవిష్కరిస్తున్న న్యాయవాదులు

తొర్రూరు, మార్చి 28 : టీఏఏ 2024 డైరీని న్యాయవాదులు సద్వినియోగం చేసుకోవాలని (ట్రస్టెడ్ అడ్వకేట్స్ అసోసియేషన్) టీఏఏ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బొమ్మనబోయిన మహేందర్ అన్నారు. గురువారం టీఏఏ డైరీని ఆవిష్కరించారు. రాబోయే రోజుల్లో టీఏఏ న్యాయవాదులకు అవసరమైన కార్యక్రమాలను చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గోపాల్, జీ రామకృష్ణ, ఎం అశోక్, మల్లేశ్, టీ సైదులు, నాగరాజు పాల్గొన్నారు.

తండ్రి హత్య కేసులో.. తనయుడి అరెస్టు

డోర్నకల్, మార్చి 28 : తండ్రిని హత్య చేసిన కేసులో తనయుడు అరెస్టు చేసిన సంఘటన డోర్నకల్ పోలీసుస్టేషన్‌లో గురువారం జరిగింది. సీఐ ఉపేందర్ రావు తెలిపిన వివరాలు ప్రకారం.. జోగ్యతండాకు చెందిన అంగోత్ సెవ్యీ (56) ఫిబ్రవరి 6న అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు బండల మీద పడి పక్కటెముకలు విరిగి మృతి చెందినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించారు. రిపోర్ట్ ఆదారంగా చూస్తే.. సెవ్యీని తన మొదటి కొడుకు కుమార్ కర్రతో దాడి చేయడంతో తీవ్ర గాయాలై చనిపోయినట్లు నిర్ధారించారు. సెవ్యీ మద్యం మత్తులో ఫిబ్రవరి 6న తన భార్యతో గొడవ పడుతుండగా, కొడుకు కుమార్ కర్రతో దాడి చేయగా, మృతి చెందాడు. దీంతో కుమార్ హత్య చేసినట్లు నిర్ధారించడంతో గురువారం అరెస్టు చేసినట్లు వివరించారు.

అంబేద్కర్ సమాజానికి దిక్సూచి..

మహబూబాబా ద్ రూరల్, మార్చి 28 : అంబేద్కర్ సమాజానికి దిక్సూ చి అని ప్రొఫెసర్ ఈసం నారాయణ అన్నారు. గురువా రం పట్టణ కేంద్రంలోని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారి నరేశ్, ప్రభాకర్, వీరస్వామి, పగడయ్య పాల్గొన్నారు.

ఉద్యాన పంటలతో రైతులకు అధిక లాభాలు

మహబూబాబాద్ రూరల్, మార్చి 28 : వేసవిలో రైతులకు ఉద్యాన పంటలతోనే అధిక లాభాలు పొందవచ్చని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమల శాఖ అధికారి మరియన్న సూచించారు. గురువారం మండల పరిధిలోని వివిధ పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 96,631 ఎకరాల్లో రైతులు వివిధ పంటలను సాగు చేయుచున్నారని, మార్చి, ఎప్రిల్ ల్లో ఉద్యాన పంటలను సాగు చేస్తే రైతులకు అధిక లాభం పొందవచ్చని తెలిపారు. ఆయిల్ పాం తోటల్లో అంతర పంటలను సాగు చేయడం లాభదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, ఉద్యాన శాఖ అధికారులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

గూడూరు, మార్చి 28 : విద్యుత్ మోటర్‌ను అమర్చబోయి విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన ఘటన మండలంలోని మధనాపురం గ్రామ శివారు ధూపతండాలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన రైతు మాలోత్ లాలు (50) తన పొలానికి నీరందించేందుకు విద్యుత్ తీగను సరిచేస్తుండగా, షాక్‌కు గురై బావిలో ఉన్న మోటర్‌పై పడిపోయాడు. పక్కనున్న భార్య పద్మ గమనించి కేకలు వేసింది. దీంతో చుట్టుపక్కల రైతులు వచ్చి బయటకు తీసి చూడగా చనిపోయి ఉన్నాడు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. ఒక కూతురికి మరో నెల రోజుల్లో వివాహం జరగాల్సి ఉందని బంధువుల తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నగేశ్ తెలిపారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

నెల్లికుదురు, మార్చి 28 : గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పౌష్టికాహారం తప్పని సరిగా తీసుకోవాలని సీడీపీవో హైమావతి సూచించారు. పోషణ పక్షోత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రం నెల్లికుదురు పంచాయతీ కార్యాలయంలో గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీవో ఇందిర, సూపర్‌వైజర్లు మల్లేశ్వరి, ఉషారాణి, విజయ, నాగమణి, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

తాగు నీటి కోసం గ్రామస్తుల ఆందోళన

ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు

దంతాలపల్లి,మార్చి 28: మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలో తాగునీటి కోసం గ్రామస్తులు గురువా రం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్లుగా ఎలాంటి తాగు నీటి సమస్య రాకుండా అధికారులు మిషన్ భగీరథ ద్వారా నీటిని సరఫరా చేశారన్నారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వంద రోజుల్లోనే తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నామన్నారు. గ్రామంలోని గ్రామపంచాయతీ కాలనీ, బస్టాండ్ ఏరియాలో 20 రోజులుగా తాగునీరు రావడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీటి సమస్యపై అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోవడంతో ఆందోళనకు దిగినట్లు తెలిపారు. వెంటనే తాగునీరు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కొంపెల్లి ఉపేంద్ర, భద్ర మ్మ, గుండె రేణుక, ధనమ్మ, పద్మ, దుర్గ, యా కూబ్, మాణిక్యం, యాకయ్య, సుధాకర్,వీరన్న, యాకన్న, గోవర్ధన్ పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ ..

మహబూబాబాద్ రూరల్, మార్చి 28 : జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడం టీడబ్ల్యూజేఎఫ్ ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని రాజీవనగర్ కాలనీలో టీడబ్ల్యూజేఎఫ్ రెండో మహాసభ జిల్లా అధ్యక్షుడు ఎం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డ్‌లు పెన్షన్ స్కీం కోసం ప్రతి జర్నలిస్టు ఐక్యతగా ఉండి హక్కులను సాధించుకోవాలన్నారు. ఈ మహాసభలో రెండో సారి జిల్లా అధ్యక్షుడిగా నాగేశ్వర రావు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బండి విజయ్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, యాకయ్య, వెంకన్న పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★HNK లగ్జరీ ఎంటర్ ప్రైజెస్ వెయ్యి స్తంభాల గుడి ప్రక్కన Air Coolor & ఫర్నిచర్ షాపులో పని చేయడానికి సెల్స్ గర్ల్స్, సెల్స్ బాయ్స్, సూపర్ వైజర్, హెల్పర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర:9347881523. NTW-321500

WANTED HOSPITAL STAFF

★మెడికల్ షాప్ Boys/ ఫార్మసిస్ట్‌లు, GNM నర్సులు, O.T. Assts. కావలెను. సంప్ర: GUARDIAN HOSPITAL, ములుగు 'X' రోడ్, WGL. 12 to 2pm. NTW-369

REAL ESTATE

HMDA & RERA PLOTS

★3-5 సంవత్సరాలలో Future City బీబీనగర్‌లో 200 ఎ॥ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA ప్లాట్లు 60% లోన్‌తో గేటెడ్ కమ్యూనిటీలో కలవు: 8109994456. NT-320386

LEASE/ RENT

★HNK, ఆదాలత్ నుండి K.L.N రోడ్‌కు వెళ్ళే మెయిన్ రోడ్ (S.V.కాలనీ) రోడ్ నెం.5, 4 అంతస్థుల భవనం, ప్రతి ఫ్లోర్ 1650 Sft కిరాయి / లీజ్ కి ఇవ్వబడును. (New బిల్డింగ్) సంప్ర॥ సెల్ : 9502879612 KMM-11619

VEHICLES FOR SALE

SUZUKI GIXXER / NEW / 2022, HONDA CB SHINE DISC / NEW / 2023, HONDA SHINE DRUM / NEW / 2023-TS26 H3648, HERO SPLENDOR PLUS / NEW / 2022-TS26H0178, TVS XL 100 / NEW / 2023, BAJAJ PULSAR 150 DTS-I(ABS) / NEW / 2020, HONDA ACTIVA 6G / NEW / 2022-TS24G8292.
KANAKADURGA FINANCE LTD Cell: 9100068945

VEHICLES FOR SALE

BAJAJ PLATINA 100CC / NEW / 2023, HONDA SP 125 / NEW / 2022-TS26 G 7964, BAJAJ PULSAR 220 SF / NEW / 2021-TS03 FD 4727, HERO SPLENDOR PLUS XTEC / NEW / 2023, HERO PASSION XTEC / NEW / 2022-TS28 M 3710, HONDA SHINE DRUM / NEW / 2022-TS26 G 7054.
KANAKADURGA FINANCE LTD Cell: 9100068945

గమనిక

క్లాస